క్లుప్తంగా

శ్రీకృష్ణ జన్మాష్టమి పోస్టర్ విడుదల

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రభోద సేవా సమితి, ఇందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గునుపూడి నల్లం వారితోటలో నిర్వహించనున్న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల పోస్టర్‌ను ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ విడుదల చేశారు. 6వ తేదిన జన్మాష్టమి వేడుకలు, 7న భారీ ఊరేగింపు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. ఉదయ్‌కుమార్, రామకృష్ణ, సత్యనారాయణ, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

వీరవాసరం: ఆరోగ్యకర జీవనానికి పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.సుజాత రాణి సూచించారు. పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా శనివారం మెంటేపూడి, మత్స్యపురి గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని ఆమె మాట్లాడారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, యువత తృణధాన్యాలు, ఆకుకూరలు, పాలు, చిక్కీలను ఎక్కువగా తీసుకోవాలన్నారు. వి.కనకమహాలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

వరిలో ఎండు తెగులు నివారణకు సూచనలు

ఆకివీడు: ఖరీఫ్ సాగులో వరికి అక్కడక్కడా ఆకు ఎండు తెగులు వ్యాప్తి చెందుతుందని ఏడీఏ కె.శ్రీనివాసరావు చెప్పారు. మండలంలోని చెరుకుమిల్లి సచివాలయం వద్ద శనివారం ఆత్మ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాక్టీరియా ఆకు ఎండు తెగులు నివారణకు ప్లాంటామైసిన్ ఒక గ్రాము, లేదా కోసైడ్ 2 గ్రాములు లీటరు నీటిలో కలిపి పిచకారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

సోమేశ్వరుని హుండీ ఆదాయం లెక్కింపు

కాళ్ల: కాళ్ల గ్రామంలో వేంచేసి యున్న గంగా పార్వతి సమేత సోమేశ్వర స్వామివారికి హుండీల ద్వారా రూ.61,603 ఆదాయం సమకూరినట్లు దేవస్థానం ఈవో కూచంపూడి శ్రీనివాసరాజు తెలిపారు. ధర్మకర్తల మండలి చైర్మన్ గనిశెట్టి షణ్ముకేశ్వరరావు, శృంగవృక్షం గ్రూప్ దేవాలయాల ఈఓ ఎంవీ నర్సింహరాజు, భక్తుల సమక్షంలో శనివారం హుండీల లెక్కింపు నిర్వహించారు. 365 రోజులకు గానూ ఈ ఆదాయం వచ్చినట్లు ఈవో తెలిపారు.

ప్రజల గుండెల్లో వైఎస్ స్థానం సుస్థిరం

- ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్
- వైఎస్సార్ సీపీ భీమవరం కార్యాలయంలో వైఎస్సార్‌కు ఘన నివాళి
- లబ్ధిదారులకు కొత్త పింఛన్ల పంపిణీ
- దివ్యాంగులకు త్రి మోటార్ సైకిళ్ల పంపిణీ


భీమవరంలో లబ్ధిదారులకు పింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్


నవుడూరులో వైఎస్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్, ఎమ్మెల్సీ శ్రీనివాస్


ఉండిలో వైఎస్‌కు నివాళులర్పిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, వైఎస్సార్ సీపీ నాయకులు


గొల్లవానితిప్ప పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ


ఆకివీడులో వృద్ధులకు దుప్పట్ల పంపిణీ


విస్సాకోడేరులో నివాళులర్పిస్తున్న నాయకులు


కాళ్లలో నివాళులర్పిస్తున్న నాయకులు

భీమవరం (ప్రకాశంచౌక్): ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే శ్రీనివాస్ ఆధ్వర్యంలో వైఎస్సార్ 14వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. వైఎస్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలువేసి నివాళులర్పించారు. వైఎస్సార్ అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడ్డారని ఆయన గుర్తుచేశారు. ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రాణదాతగా, ఫీజు రియింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి విద్యా ప్రదాతగా నిలిచారని, పావలా వడ్డీకే రుణాలను ఇప్పించి డ్వాక్రా మహిళలను వ్యాపారాల్లో ప్రోత్సహించారని, వ్యవసాయం అంటే పండగ చేసిన ఘనత వైఎస్సార్‌కే దక్కిందన్నారు. నేడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన తండ్రి బాటలో నడుస్తూ సంక్షేమ పాలన అందిస్తున్నారని వివరించారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన, ఇవ్వని హామీలన్నీ అమలు చేస్తూ ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసిన ఘనత దేశంలో సీఎం జగన్‌కే మాత్రమే దక్కిందని చెప్పారు. జగన్‌మోహన్‌రెడ్డికి తిరిగి సీఎం చేసుకోవాల్సిన బాధ్యత ప్రజలందరిపైనా ఉందని అన్నారు.

అర్హులందరికీ పింఛన్లు

భీమవరం పట్టణంలో కొత్తగా 282 మందికి ఎమ్మెల్యే శ్రీనివాస్ పింఛన్లు పంపిణీ చేశారు. మరో 300 వరకు కొత్త పింఛన్లు పరిశీలనలో ఉన్నట్టు చెప్పారు. భీమవరం రూరల్ మండలంలో కొత్తగా 210 పింఛన్లు పంపిణీ చేయగా, మరో 300 వరకు కొత్త పింఛన్లు పరిశీలనలో ఉన్నాయని, వీరవాసరం మండలంలో 160 కొత్త పింఛన్లు పంపిణీ చేయగా, పరిశీలనలో మరో 240 ఉన్నట్టు చెప్పారు. నియోజవర్గంలోని 10 మంది దివ్యాంగులకు ప్రభుత్వం అందించిన త్రి మోటర్ సైకిళ్లను ఎమ్మెల్యే శ్రీనివాస్ అందజేశారు. ఏపీ క్రిష్టియన్‌మైనార్టీ సెల్ అధ్యక్షుడు మెడిది జాన్సన్, డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర వెంకటస్వామి, ఎంపీపీ పేరిచర్ల విజయనరసింహరాజు, పార్టీ జిల్లా మహిళ అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, రజిక కార్పొరేషన్ డైరెక్టర్ రేవూరి గోగురాజు, పార్టీ పట్టణ కన్వీనర్ తోట భోగయ్య, ఏఎంసీ మాజీ చైర్మన్ తిరుమాని ఏడుకొండలు, పాలవెల్లి మంగ, కందికట్ల ఎడ్వర్డ్, గంటా సుందర్‌కుమార్, చెల్లబోయిన సూర్యప్రకాష్, పాలపర్తి జోనా, వేంద్ర విజయదుర్గ, అల్లూరి నాగవల్లి, కానుబోయిన వెంకటరమణ, మానేపల్లి నాగేశ్వరరావు, కొట్టి కుటుంబరావు, కొమటి రాంబాబు, మదాను రంగబాబు, పెచ్చేటి ప్రసాద్ పాల్గొన్నారు.

- శ్రీనివాస సెంటర్లో వైఎస్ విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్ పాలనలో పేదలకు జరిగిన మేలును జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోడే యుగంధర్ గుర్తుచేశారు. మాదిరెడ్డి శ్రీనివాస్, కందికట్ల ఎడ్వర్డ్, ఇంటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.
- భీమవరం మున్సిపల్ కార్యాలయంలో వైఎస్సార్ చిత్రపటానికి కమిషనర్ ఎం.శ్యామల, ఉద్యోగులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వెంపలో వైఎస్సార్ వర్ధంతి

భీమవరం అర్బన్: దివంగత సీఎం వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం వెంప గ్రామంలో వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు అల్లూరి కృష్ణంరాజు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. తొలుత కొత్త పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. కలిదిండి మురళీ కృష్ణరాజు, వాసు రాజు, అప్పలరాజు, భూపతి భీమరాజు, సానబోయిన సత్యనారాయణ, కొట్టి కుటుంబరావు సంశేను తదితరులు పాల్గొన్నారు.

- గొల్లవానితిప్ప పీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంచారు. పీహెచ్‌సీ డాక్టర్లు ధనలక్ష్మి, అరుణ, పార్టీ గ్రామ అధ్యక్షుడు కొల్లి పెద్దిరాజు, సర్పంచ్ వెంకటేష, నాయకులు బోకూరి విజయరాజు, పెనుమాల నర్సింహస్వామి, నాగరాజు, కొప్పర్తి అబ్బులు, గుద్దటి పూర్ణ చంద్రరావు పాల్గొన్నారు.
- తుందుర్రు దళితపేటలో వైఎస్ విగ్రహానికి సర్పంచ్ ఆరేటి వెంకట సత్య వీరాస్వామి నాయుడు (పెద్దబ్బు) పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ ప్రెసిడెంట్ జద్దు తాతలుగారు, పంచాయతీ వైస్ ప్రెసిడెంట్ మద్ద పాల్ రాజు, మైలాబత్తుల మోజేస్, జక్కంపూడి బాబ్జి పాల్గొన్నారు.

రాజన్న ఆశయ సాధనకు కృషి చేయాలి

వీరవాసరం: దివంగత మహానేత వైఎస్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ కోరారు. నవుడూరు జంక్షన్‌లో ఎమ్మెల్సీ కవురు శ్రీనివాస్‌తో కలిసి వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గూడూరు ఓంకారం, జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. వీరవాసరంతో పాటు రాయకుదురు, కొణితివాడ, అండలూరు, మత్స్యపురి, నందమూరి గరువు, పెక్కుపాలెం, తోకలపూడి, వడ్డిగూడెం, బలుసుగొయ్యలపాలెం, తోలేరు, మడుగు పోలవరం గ్రామాల్లో సభలు, సేవా కార్యక్రమాలు చేపట్టారు.

రాజశేఖరా.. నిన్ను మరువలేమయ్య

కాళ్ల: పెద అమిరంలో ముఖ్యఅతిథులుగా డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు, టీటీడీ బోర్డ్ మాజీ సభ్యుడు గోకరాజు రామరాజు హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వృద్ధులకు పండ్లు, దుప్పట్లు పంపిణీ చేశారు. ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, సర్పంచ్ డొక్కు సోమేశ్వరరావు, మండల కన్వీనర్ గణేశ్న రాంబాబు, ఆకివీడు ఏఎంసీ వైస్ చైర్మన్ గంటా ఆనందరావు తదితరులు పాల్గొన్నారు. కాళ్ళలోని వైఎస్ఆర్ విగ్రహానికి సొసైటీ అధ్యక్షుడు సుంకర భోగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. వృద్ధులకు దుస్తులు పంపిణీ చేశారు. ఆకివీడు ఏఎంసీ డైరెక్టర్ నిమ్మల వెంకటరత్నం పాల్గొన్నారు. బొండాడలో రాజన్న చిత్రపటానికి పూలమాల వేసి అంజలి ఘటించారు. సర్పంచ్ మన్నె వరలక్ష్మి నాగరాజు, వైస్ ఎంపీపీ మన్నే నాగలక్ష్మి శ్రీనివాసు, సచివాలయ కన్వీనర్ మందపాటి రవి పాల్గొన్నారు. అలాగే దొడ్డనపూడి, సీసలి, ఏలూరుపాడు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

మహానేతకు నివాళులు

పాలకోడేరు: మండలంలోని కోరుకొల్లు రైతు భరోసా కేంద్రం వద్ద డాక్టర్ వైఎస్ వర్ధంతిని ఏపీ అటవీ అభివృద్ధి సంస్థ డైరెక్టర్, వైఎస్సార్ సీపీ తణుకు నియోజకవర్గ పరిశీలకుడు మంతెన యోగీంద్రబాబు ఆధ్వర్యాన నిర్వహించారు. కోరుకొల్లు, మైప గ్రామాలకు కొత్తగా మంజూరైన 32 పెన్షన్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఇంటింటికీ డస్ట్‌బిన్లు అందజేశారు. కోరుకొల్లు ఉప సర్పంచ్ చేకూరి ఆంజనేయరాజు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

కారణజన్ముడు వైఎస్ఆర్

ఉండి: కారణజన్ముడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి అన్నారు. వైఎస్సార్ సీపీ ఉండి పట్టణాధ్యక్షుడు కరిమెరక మల్లికార్జున ఆధ్వర్యాన పోలీస్ స్టేషన్ పక్కన గల వైఎస్ఆర్ విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యేడిద వెంకటేశ్వరరావు, రణస్తుల మహంకాళి, సర్పంచ్ కమతం సౌజన్య, కమతం బెనర్జీ, రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్రపాటి అనిత పాల్గొన్నారు.

పేదల పెన్నిధి వైఎస్ఆర్

పాలకోడేరు: మహానేత, దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేదల పెన్నిధి అని ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణ రాజు (చంటిరాజు) అన్నారు. విస్సాకోడేరులో వైఎస్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, మాజీ సర్పంచ్ శ్రీనివాసరాజు, దుండి అశోక్‌బాబు, ఎంపీటీసీలు బొల్లం గాంధీ, లక్ష్మీపతి, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యురాలు డాక్టర్ డీఆర్ స్వర్ణలత, సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ గెద్దం జోషి, ఉప సర్పంచ్ కందుల నాగరాజు పాల్గొన్నారు.

చిరస్మరణీయులు వైఎస్ఆర్

ఆకివీడు: ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడు వైఎస్ రాజశేఖరరెడ్డి అని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఆకివీడు ప్రధాన సెంటర్‌లో వైఎస్ విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళి ఆర్థిక సహకారంతో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ జామి హైమావతి, ఏఎంసీ చైర్మన్ రసూల్ బీబీ, మెప్మా అధ్యక్షురాలు మోరా జ్యోతిరెడ్డి, మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు పళ్లెం అరుణకుమారి, వైస్ చైర్మన్లు పుప్పాల పండు, వంగా జ్యోత్స్న పాల్గొన్నారు. చేపల మార్కెట్ వద్ద, పెదపేటలో, ముస్లిం వీధిలో, సిద్ధాపురం, కాళింగగూడెం, పెద కాపవరం, చిన కాపవరం, చెరుకుమిల్లి గ్రామాల్లోని వైఎస్‌విగ్రహాల వద్ద నాయకులు నివాళులర్పించారు.



అర్హత ఉంటే ఇంటికే పింఛన్

ఆకివీడు: అర్హత ఉంటే వెంటనే కొత్త పింఛన్ ఇంటికి వచ్చే సదుపాయాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కల్పించారని స్థానిక 4వ వార్డు సచివాలయ కన్వీనర్ తిప్పి దుర్గాభవాని తెలిపారు. ఈనెలలో మంజూరైన కొత్త పింఛన్లను శనివారం వార్డులోని వలంటీర్లతో కలిసి ఆమె లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ

భీమవరం (ప్రకాశం చౌక్): స్థానిక 9వ వార్డులో శనివారం వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల వైఎస్సార్ పెన్షన్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ క్రమేపీ పెంచుతూ నెలనెలా పెన్షన్ సూర్యోదయం ముందే లబ్ధిదారుల చేతుల్లో పెడుతున్నారని చెప్పారు. అర్హులందరికీ పెన్షన్ సకాలంలో మంజూరు చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వేంద్ర విజయదుర్గ, వార్డు కన్వీనర్లు కందికట్ల నాగరాజు, బీవీ రామకృష్ణ వర్మ, సచివాలయం సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.


9వ వార్డులో పింఛన్ అందజేస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా మహిళా అధ్యక్షురాలు గూడూరి ఉమాబాల

కొత్త పింఛన్ల పంపిణీ

ఉండి: మండలంలోని చిలుకూరు గ్రామానికి కొత్తగా మంజూరైన 14 పింఛన్లను సర్పంచ్ ముదునూరి వెంకట సోమరాజు శనివారం లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఉండి కో ఆపరేటివ్ బ్యాంక్ అధ్యక్షుడు పేరిచర్ల సూర్యనారాయణరాజు, కార్యదర్శి సాత్వికం, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు సిద్ధయ్యరాజు పాల్గొన్నారు.

మావుళ్లమ్మవారి సేవలో ఆర్పీ పట్నాయక్


మావుళ్లమ్మవారి సన్నిధిలో ఆర్‌పీ పట్నాయక్‌కు ప్రసాదం అందిస్తున్న ఆలయ ప్రధానర్చకుడు చిన్ని


మావుళ్లమ్మవారి సన్నిధిలో సెంట్రల్ ఐఆర్‌ఎస్ ఉద్యోగి నిఖిలేశ్‌కుమార్

భీమవరం (ప్రకాశంచౌక్): స్థానిక మావుళ్లమ్మవారిని శనివారం సినీ సంగత దర్శకుడు ఆర్‌పీ పట్నాయక్ దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పట్నాయక్‌కు ఆలయ ప్రధానర్చకుడు మద్దిరాల మల్లిఖార్జున శర్మ అమ్మవారి వేదాశీర్వాదం, అమ్మవారి ప్రసాదాలు అందించారు. అమ్మవారిని సెంట్రల్ ఐఆర్‌ఎస్ ఉద్యోగి శ్రీనిఖిలేశ్ కుమార్ కుటుంబ సమేతంగా దర్శించుకుని, పూజలు చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు చిన్ని, వేదాశీర్వాదం అందించి అమ్మవారి చిత్రపటం అందజేశారు. ఆలయ సూపరింటెండెంట్ బాబూరావు, అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.

ఎక్కువ కేసుల పరిష్కారానికి కృషి

భీమవరం (ప్రకాశంచౌక్): జాతీయ లోక్ అదాలత్ ద్వారా ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పల స్వామి కోరారు. శనివారం స్థానిక సీనియర్ సివిల్ జడ్జి కోర్టు హాల్లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. భీమవరం కోర్టుల ప్రాంగణంలో ఈ నెల 9న శనివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్టు చెప్పారు. పెండింగ్‌లో ఉన్న 5,680 కేసుల్లో 1,211 కేసులు రాజీకి అనుకూలంగా ఉన్నట్టు గుర్తించామన్నారు. లోక్ అదాలత్‌పై ఇప్పటికే విస్తృత ప్రచారం చేయించామని చెప్పారు. నిత్యం ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్‌లు నిర్వహిస్తున్నామన్నారు. ప్రీ లిటికేషన్ కేసులు ద్వారా యూనియన్ బ్యాంకు 130, స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియా 100, బీఎస్ఎన్ఎల్ 150 మొత్తం 380 కేసులు సమోదయ్యాయని తెలిపారు. గత జాతీయ లోక్ అదాలత్ ద్వారా 825 కేసులను పరిష్కారించినట్టు చెప్పారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో జడ్జి జి.సురేష్ బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎం.వెంకట రమణారావు, తదితరులు పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి శంకుస్థాపన

భీమవరం అర్బన్: ప్రతి ఒక్కరూ భక్తి భావంతో మెలగాలని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం రూరల్ మండలం వెంప గ్రామంలోని పెద్ద శెట్టిబలిజ ఏరియాలో కోదండ రామాలయ నిర్మాణానికి ఆయన శనివారం శంకుస్థాపన చేశారు. రామాలయ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు అల్లూరి కృష్ణంరాజు, వెంప సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్మన్ కలిదిండి మురళీకృష్ణ రాజు, వాసు రాజు తదితరులు పాల్గొన్నారు.

భూమిపూజ

వీరవాసరం: ఆధ్యాత్మిక భావనతో సమ సమాజం ఏర్పడుతుందని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. నవుడూరులో రామలింగేశ్వర స్వామివారి ఆలయ పునర్నిర్మాణానికి శనివారం ఆయన భూమి పూజ చేశారు. ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం రూ.60 లక్షల నిధులను కేటాయించినట్లు చెప్పారు. గ్రామస్తులు ఎమ్మెల్యే శ్రీనివాస్, ఎమ్మెల్సీ శ్రీనివాసులను సత్కరించారు.

మహిళా కూలీపై అత్యాచారం

వీరవాసరం: తీసుకున్న బంగారం తిరిగి ఇమ్మన్నందుకు ఓ మహిళా కూలీపై ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడ్డాడు. గవరపాలెంకు చెందిన ఓ మహిళ రాయకుదురుకు చెందిన పిన్నపరెడ్డి పెద్దిరాజు పొలంలో కూలి పనులకు వెళుతోంది. పెద్దిరాజు ఆమెను బంగారం అడిగి తాకట్టు పెట్టుకున్నాడు. బంగారం తిరిగివ్వాలని మహిళ అడగ్గా, పొలం వద్దకు పిలిచి పెద్దిరాజు బలాత్కారం చేశాడని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. వీడియో తీసి బెదిరిస్తున్నారని, వాట్సాప్, ఫేస్‌బుక్‌లో పెడతానని భయపెడుతున్నాడని ఫిర్యాదులో పేర్కొంది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పి.రమేష్ చెప్పారు.